శ్రీం

# సాధన

నందనవనం వేంకట కోటేశ్వరరావు
202 లక్ష్మీగార్డెన్స్ అపార్ట్‌మెంట్స్,
ప్లాట్ నం. 486, వెస్ట్‌మారెడ్‌పల్లి,
సికిందరాబాదు- 500026, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ 040-27702732. సెల్ 9866662732

సాధన

# విన్నపము

సహృదయులతో హృదయం విప్పి చెప్పికొనే ఉద్దేశ్యముతో మనసుకు
తోచిన విషయాలను తెలిసిన రీతిలో కంద పద్యాలలో అందరి కందఁ జేయాలనే కుతూహలమే ఈ ఆధ్యాత్మిక "సాధన".

మీ అభిప్రాయాలకోసం సలహాల కోసం, ఇందులోని తప్పొప్పులు మీ ద్వారా తెలిసికోవడం కోసం ఎదురు చూస్తూ.....

హైదరాబాదు
9.10.2001.

భవదీయుడు
నం.వేం. కోటేశ్వరరావు.

# సాధన

## భగవత్స్తుతి

శ్రీమాతా యని నిను వే
నామాదుల గొలువఁ దోచె, నంతర్ముఖవై
కామాదుల పోగొట్టుచు
నీ మాతృత్వమునుఁ జూపి నీ దరి చేర్పన్.

వేనామాదుల -సహస్రనామాదుల

- ః -

కోరిక గుబ్బ మనగ, నా
కోరిక నెక్కి చను మది చకోరము పగిదిన్;
కోరిక ఆత్మను పొందగ
కోరిన, రాయంచ జనునె కుటజము లొందన్. 1.

కం. పరమ పురుష కారణమున
తరతమములు లేక జీవితములు గడువగన్;
పురుష ప్రయత్న మంత్రు వి
వరణ కరువగుచు, కుతర్క వక్రత గలుగన్. 2.

కం. సుడులు తిరుగుచు గడచు తుద
కడలి గలియు, నిరతము కడలి దలచుచున్
గడచుచు నిమ్నముల నఱసి
తడబడక జను పగిది, నిను దలచుచు గడతున్. 3.

కం. సంస్కారముల నశింపగ
సంస్కారము గావలె నిల సంసారమునన్
సంస్కార రహితము గలుగు
సంస్కార మొదవగ దలతు సంతతము నినున్. 4.

కం. శాంతి యశాంతియు బోరగ
శాంతియె నిలచు తుద, మొదటి శాంతి గలుగగన్;
శాంతిని గాంచి యశాంతియు
శాంతించు నీ్నీట యగ్ని శాంతించు విధిన్. 5.

కం. తరువుఁ దెలుపు దా నిడుముల
గరచుచు నితరులకు సేవ గావింపంగా;
గురుతరమగు సేవ స్వా
ర్థరహితముగ జేయ జన్మరాహిత్య మగున్. 6.

కం. మారదు నైజము నేరికి;
తారకమగు తగు సహాయత పొసగ జేయన్,
మారడు దుష్టుడు; ఐనను
మారడు సుజనుడు, ముదమును మరిమరి గూర్చున్. 7.

కం. విలువల నాపాదింపగ
విలువలు లేని తుళువలకు విలువ నొసగగా
విలువలకు విలువ కొరవడె
విలువ లెటుల దెలుప వచ్చు విబుధాగ్రణీ 8

కం. వచ్చినది ముక్తి బడయగ;
తెచ్చిన మాలిన్యములను తెగనాడకయే
నచ్చిన మలినముల గలుప
వచ్చిన పని సున్న యగును వసుధను తల్లీ. 9.

కం. జన్మాంతర మలినము లా
జన్మాంతము సరిపడగ, నిజము దెలియక నా
జన్మాంతము చెడ దిరుగగ
జన్మాంతమె తిరుగ జంతుజన్మల నొసగున్. 10.

కం. దేహములన్నియు దేవుని
వాహనములనంగ జీవి వాని నడుపుచున్
దేహము తనదను విపరీ
తాహంకారముననను మది తా దెలియకనే. 11.

కం. దేహమె జీవుని మోహన
వాహనమని దెలియ జీవ వాహన దృష్టిన్
దేహము గాంచగ నిజసం
దేహము వీడును; మనంబు దేవుని చేరున్. 12.

కం. అభ్యాస మోర్పు నేర్పును
అభ్యాసముఁ దెలుపు నాత్మ, నవిద్య నణచున్;
అభ్యాసము సేయఁ, గావలె
సభ్యత, సద్గురు కృపయును, సతతము తల్లీ. 13.

కం. మరునిముసము మనదగునా
మరువక సతతము మనమున మాధవు దలపన్
మరుగగు మాయలు మహిలో
ఎరుక గలిగి సుఖమయమగు నేరికి నమ్మా. 14.

కం. పెరుగు నటుల కనబడుచును
తరుగగు నాయు వనుచు నిలఁదగ తెలియవలెన్
తరతమములు లేక మనము
గురుతుగ నంతర్ముఖుల మగుట కిది వలయున్. 15.

కం. తానెవరొ తెలియఁ జూచిన
తానొక్కడె యంచుఁ దెలియు, తనవా రనుటన్
తానెరుగక తలచుటలని
తానె తెలియును తన నొప్పి తనదగు నమ్మా. 16.

కం. పుట్టుచు పోవగ తెలియును
పుట్టుట పరతత్త్వముఁ గని, పుట్టక యుండన్;
పుట్టిన దాదిగ నాశల
పుట్టించి వినాశము నొంది పుట్టుచు నుండున్. 17.

కం. కనులకు రెప్పల నిచ్చియు
అనువుగ పెదిమల నమర్చి, యనవరతము నిన్
మనమున నిలుపగ కోరిన,
కనులును నోరును మనమును కలహము లాడున్. 18.

కం. స్థూలమున నుండి సూక్ష్మము
మేలుగఁ జూడగ మనంబు మేల్కొన వలయున్;
కాలగతి నిడుముల కుదుపు
లే లభియింపగ నిలకడ లేక కుచించున్. 19.

కం. పలుమారు పరీక్షించిన
పలుకై న మెతుకు సుపక్వ మగునె, మనమునన్
పలు తెఱఁగుల పరికింపగ
విలువ పెరుగదు, సునిసిత వివిరణ తెల్పున్. 20.

కం. మనుజున కిచ్చిన వరములు -
తనువుం గడతేరగ, నిరరతర భక్తిఁ గలుగన్
కను విప్పుఁ గలుగఁ జేయగ
నను, సుఖ దుఃఖములు - రెండు నాత్మను తెలుపున్. 21.

కం. వలదన తొలగునె దుఃఖము
వలయునన కలుగునె సుఖము, వలసిన రీతిన్?
తలపగ నీ రెండు కలుగు
నిలలో, తనదని తలుపగ నిజముగ నమ్మా. 22.

కం.	తన దనునది లేదని తెలి
యు నరునకు కలుగు నవన్నియు, సుఖము చేకూ
ర్చు ననవరతముగ; భువిలో
తనదని తలచుటయె విరుద్ధత నొసగు నమ్మా.	23.

కం.	ఇతరులకు మేలు సేయుట
సతతము పుణ్య మొసగునట, సబబుగ పాపం
బితరుల పీడింపంగా
సతత జపధ్యానములును సరిఁజేయ వనన్.	24.

కం.	తెలియును కాలము దొఱకమి
తెలియును కాలపు హరింపు తెలియమి నెపుడున్
తెలివిగ భగవంతు దెలియ
గలిగిన, కాలము హరిం బొగడ మరి హెచ్చున్.	25.

కం.	కల తొలగు వివేకముతో,
ఇల కనబడునవి కల యని ఇంపుగఁ దెలియన్
పలపల విడివడు కర్మల
వలలున్, ముక్తి గలుగు, భగవతి! నిను జేరున్.	26.

కం.	వచ్చినది ముక్తి బడయగ,
తెచ్చిన సంచిత మొకింత తెలిసిన, మనమున్
మచ్చికఁ జేసి, నిలకడన్
హెచ్చిన నిశిత వివరణ,. మహేశ్వరుఁ దెలుపున్.	27.

కం.	అహమను మబ్బుతెరఁ దొలగక
ఇహమును నరకముగ మార్చి, ఇల నిడుములతో
అహరహము కలతలం బడు;
అహ మంతమొదవ, ఇహమిడు నమిత సుఖములన్.	28.

కం.	చేయుచు, చేయించుచునున్
మాయలఁ బడఁ దోయు నిన్ - మమ యను భ్రమ నీ
మాయ నెఱుంగకనె, నా మది
నీ యమరార్చిత పదముల నిరతము గొల్చున్.	29.

కం.	నీ కొలువు కష్ట తమమగు;
నా కిరవగునా నినుంగన, నిజముఁ దెలుపన్
నా కవరోధములె కలుగ,
నాకొక సులభగతిఁ జూపి నను గావఁ దగున్.	30.

కం.	మార్గము లెన్నొ గలుగ, నే
మార్గము నాకు హితవొ, నిను మది గోరెద- నా
మార్గము నాకుఁ దెలిపి, నీ
దుర్గమ వాత్సల్యత నిడుదు వనుచు తల్లీ.	31.

కం.	భావనలిడి పదుగురు నిను
భావమున నిలుపగ సేయు భారము నిడుచున్
భావాతీత వను మనో
భావము కలిగించి మా కభయ మిడు మమ్మా.	32.

కం.	నీ దయ గల్గ కలుగు - భా
వోదయము, నిను గను మార్గ వివరము దెల్పన్;
నీ దయ గల్గక యున్నన్
లేదని తెలియనగు ముక్తి, లేములు హెచ్చన్.	33.

కం.	కని పెంచెడి నిను కనులకు
కనిపింపు మని మది కోరక, కనబడు వారిన్
గని, వారిఁ గొలుతుము- కరుణఁ
గని మా మనము లెపుడు నినుఁ గన సేయఁ దగున్.	34.

కం.	మాయలఁ దెలిపి మము చిఱుత
మాయలఁ బడనీక కాచు మాయాతీతన్
మా యెదలం దలతుము; మా
కాయమ యొసగు పద భక్తి, కామ విరక్తిన్.	35.

కం.	నినుఁ దెలియ నేరికి తరమ
గు, నిరతము నిను మనమున తగు ధ్యానమునన్
గన, దేవ మునులు తపసులు
గనలేరట, నీదు కరుణ గల్గక యున్నన్.	36.

కం.	అమ్మవు నీవు సకల జగ
దమ్మవు గావున కరుణ గదమ్మ, నిరతమున్
అమ్మా యని యార్తిఁ బిలువ
రమ్మా యంచు దరిఁ జేర్చి రక్షించుటయున్.	37.

కం.	నిను మనమున నిలకడ దల
చిన మనసు కఱిగి కను చెమ్మగిలు మనం
బున నితరంబులుఁ దోచవు
ననవరతము నిను తలపఁగ ననుఁ గావ దగున్.	38.

కం. పండుగనగ నినుఁ దలపన్
నిండగు సంతస మనంబు, నితరుల మేలున్
నిండుగ కోరుదు మదియే
పండుగ, నిజముగ నిను దలపం పండుగగున్. 39.

కం. తలలు పులమగ తలపులన్
పులుమునొకొ? మనము నిను దలపుటయే మనమున్
పులుము - మది శుభ్రమగుచున్
తలపుల నినుఁ జేర్చు, సతత తాపముఁ దీర్చున్. 40.

కం. మాట నిలచు, మనిషి చనున్,
మాటయె విలువ నిడు, మనిషి మనసుఁ దెలుపుచున్
మాట నిలకడ నొనరు మొగ
మోటము లేమి, మనసు నిలు, మోహము వీడున్. 41.

కం. పిలచిన వత్తువట, పిలుచు
పిలుపుల రీతిన్ తెలిపిన పిరికి వదలుచున్
పిలుతుము నిను సమ్రాజ్ఞిని
నిలువక మము కాతు వనుచు నిజముగ నమ్మా. 42.

కం. మమతలె భవ బంధములగు
మమత లుడుగు నట, మది నిను గొల్వన్
మమత లుడిగిన, నితరులకు
కమనీయపు సేవల నొసగనగు నిరతమున్. 43.

కం. ఇతరుల కోర్కులు, మాయ
జ్ఞత, నీదు నియామకములుగఁ దెలియమి- నిలలో
సతతము కనమైతిమి - చప
లత, నీ సందే శమనితలపఁ జేయవలెన్. 44.

కం. మాటలు నేర్చుట కన్నను
మాటలు వాడుటఁ దెలియఁగ మాటకు దీటౌ,
మాటయె దెచ్చు నిహ పరము,
మాటయె మంత్ర మగు నండ్రు మంత్రాతీతా. 45.

కం. విత్తనము లన్నియు భువిని
విత్తగ వృక్షములగు, వివరింపంగా
విత్తు మొలవ భువి నవ్వును
విత్తు, మొలక, వృక్షగతుల విడువక గనుచున్. 46.

కం. పుట్టి, పెరిగి, మడయుచు, మరి
గట్టి పడుచు జన్మ జన్మ గతి చనుచుండున్
వెట్టిగ చాకిరి చేయుచు
గట్టున పడుటయె తెలియదు, గతి చూపనగున్. 47.

కం. తెలియని వన్నియు నిల, త
ప్పు లనగ రాదు, మది వేగ పరిశీలింపన్,
తెలియుట కొకింత విజ్ఞత
వలయునని తెలియు, నదియు తవ కృప గలుగగన్. 48.

కం. రవి సోములు, వాయ్వగ్ని, యి
ల వరుణు డున్నిను తమ విధులఁదెలుపు చున్నన్,
నవ నాగరికత ముసుగున
తవ పద భక్తి విడువంగ తగునా తల్లీ. 49.

కం. భారము మోయుట యెఱుగక
భారము నీకొసగక, తన భారం బనుటన్
భారమగును జీవిత, మిల
భార రహిత మార్గము గన- భారము తల్లీ. 50.

కం. నాలోన నీవుఁ గలవట
నాలో జన్మాంతర మలినంబులు పోవన్
నాలో విజ్ఞత గలుగగ
నేలా యోర్తువు, మనంబు నెటు నిను గాంచున్. 51.

కం. మనసులు కర్కశ మైనను
మనుషుల గొలుతురు విధివశ మనవలె, నమ్మన్-
మనమున కోరిన కోర్కుల
ననవరతము నిచ్చు నిను, గనఁ దలపరమ్మా. 52.

కం. తలపున తనయుల గాచుచు,
తలపఁగ కలతల తొలంగుతరి జేయంగా,
తలపరు తల్లిని తనయులు,
తలమునక లగుచు భవంబు తప్పక పొందన్. 53.

కం. సులభోపాయము తోచక
సులభమును గనక, నితరపు సులువుల విడువన్
కలతల నొందుచు కుందును,
తెలియవలె నిల సులువుల నిదె గురు ముఖమునన్. 54.

కం. నునుపగు తోలును కప్పగ
మనుటకు మలమూత్ర రక్త మాంసము నింపన్
కనజాలము లోనిమలము,
నునుపుల మోసము తెలియగను తెలుపుమమ్మా. 55.

కం. కాలమునకు లేదు తుది, స
కాలపు పనులకు విలువలు కలుగును భువిలో
కాలపు విలువలుఁ దెలిసిన
కాలాతీతులుఁ దెలుపగ కాకుండునొకో. 56.

కం. చెడుగు కలవడు మనంబును
కడు నియమ గతి నియమింపక విడుచుటెల్లన్,
ఇడుముల కొని తెచ్చుటయే
కడుకరుణామయిఁ దలపఁగ కడతేర నగున్. 57.

కం. మనసున నిన్నెపుడుఁ దలప
గ, నతి సులభ మార్గమౌ, దగ పనులు భువి నీ
పనుపుననే జరుగు ననుచు,
మనమున మఱువక దలచుచు మసలుట తల్లీ. 58.

కం. తినుచు కుడుచుచు నడచుచున్
మనమున నిను దలచుచు, నిల మనుటయె ముక్తిన్
ఘనముగ పొందగ వీలగు
ననగ, నితరము లతి బంధనములగు నమ్మా. 59.

కం. విడువక సాధనఁ జేయన్
విడువదు మోక్షంబన, మది విడువవలె నె
ప్పుడు మమకారము, ఫలితము
విడిచి తన విధి తనె సేయ, విడచు భవంబుల్. 60.

కం. చదువెంత చదివినను, తెలు
పదు నిను తెలుపు చదువు- మది పరిశీలనతో
యెద నార్తి గలుగగ నిను గ
నదగు సులువుల దెలుపునట నయముగ నమ్మా. 61.

కం. పరు వుడుగగ హితమిక నె
వ్వరు పలుకరు తగ తలపగ వలదందురు, స
త్వరముగ తప్పుకొనెదరు, యి
తరుల నొదలి నిను నెఱమది తలుప తరించున్. 62.

కం.	కను మూతలు పడు, నూపిరి
తనకు దొఱకదు, పెదిమవిడి తాఁజెప్పంగన్ -
తనువొప్పదు, యిట్టి తరిన్-
తనువేల తనదగు ననుచు- తప్పక తెలియున్.	63.

కం.	సంపదల నుత్తమంబగు,
నింపగు, నిరతము నిలకడ నిలచున్, దైవీ
సంపద యనంగ, దానిన్
సంపాదింప వలయు నిల సతతము కృషితో.	64.

కం.	దేహమున హేయ భావము
మోహము పోనడచు, నదియె మోక్ష మొసంగున్
వాహనమగు దేహమునన్
మోహము గలుగుటయె మాయ, మోసమన దగున్.	65.

కం.	తనవెంట వచ్చు సిరిఁ గా
దని, తన వెంటన్ చనంగ తగదను దానిన్
మనమున మురియుచు పొందన్
తనువెల్ల గడుపుట, వెఱ్ఱి తనమగు నమ్మా.	66.

కం.	తరతమముల నీర్ష్యఁ గలుగు,
నిరతము పోల్చుటయె దెచ్చు నిజముగ తగవుల్
తర తమముల కిటుకుఁ దెలియ,
తరమా యీర్ష్యలు గలుగగ తవ భక్తులకున్.	67.

కం.	మనసున తిరముగ, నిను దల
చిన, నీ జగముల, నిరతము చిత్తముఁ దెలుపున్
మనమున చరాచరములన్
నిను గని, ప్రేమగొలువంగ నిల నిను గాంచున్.	68.

కం.	జరిగిన వానినిఁ దలచుచు
జరుగుచునున్నవి చెఱచుచు జగమునుఁ దిట్టున్
జరుగ  వలసినవి జరుగక
నరునకు తాఁ దలచినట్లు నడచునె తల్లీ.	69.

కం.	పుట్టిన దాదిగ నిద్దుర
పుట్టగ, ముద్దులు పెట్టగ పుణుకుచు లేపున్
పుట్టించిన తల్లి, తమమే
పుట్టిన తత్త్వ మెటుల తెలుపుట కగు నమ్మా.	70.

కం. నిద్దుర నొసగితి వేలనొ,
నిద్దుర నీ రూపనంగ నిద్దుర పోవన్
మొద్దనుచు తిట్టెద రిలన్
నిద్దుర నాపి నను లేపు- నిజముం దెలుపన్. 71.

కం. నిద్దుర పోవగ విష్ణున్
నిద్దుర లేపితివి నీ పని కొఱకు, తల్లీ
నిద్దురలోనను, నిను గన-
నిద్దుర కన్న నిల నేమి నిజము తెలియున్. 72.

కం మెలుకువ యన, కనులు తెరువ
మెలుకువ కాదది, నిను గను మెళుకువ వలయున్
మెలుకువ లేకయె కాలము
పలు విధముల గడుపగ నేమి ఫలితము తల్లీ. 73.

కం. జరిగనవి జరుగునవి, నీ
వెరిగియె జరుపగ, తెలియక, వెఱ్ఱితనమునన్
మొరిగిన జరుగుట నిలచునొ!
కరిగి నిను దలపగ నిజము, గననగు నమ్మా. 74.

కం. కోరికలకు దాసుల మన
కోరిక లెటుల గలుగు, మది కోరుట యెల్లన్
కోరుట తెలియకయె, సుఖము
కోరుటకును నీ కరుణయె కోరెద మమ్మా. 75.

కం. కోరికలు నీవి, మా కవి
కోరగ, నీ యాజ్ఞ లగుటను, కోరగ వలయున్
కోరుచు నీ మాయం బడ
కోరికలకు దాసుల మన గొప్ప కదమ్మా. 76.

కం. కలవో లేవో యనుచున్
కలతం జెందుదురిల నిను కానగ లేకన్
కలవర మణగు నినుదలప
కలతలు కలలగు, నినునిల, కనదగు నమ్మా. 77.

కం. బీజము భూజమ గునటుల
నీ జగ ముల సృ ష్టి, వృద్ధి,నేర్పుగ నంతం
బీ జగ తికి గలు గగ నీ
బీజాక్షరముల నొసగిన బీజమవమ్మా. 78.

కం. ఓంకారము బ్రహ్మ మనగ
హ్రీంకారము నీవు గాగ నిను గనగా
ఐంకారము బ్రహ్మ సతిగ
శ్రీంకారము లక్ష్మిగాగ, శ్రేయం బయ్యేన్. 79.

కం. నీ మాయ లన్నియు దెలిసె
నేమియు నాదగుట కల్ల, నేదియు నీదే,
నామకముగ నాదియనన్,
కామితముల నిచ్చెదవు, వికారము లణగన్. 80.

కం. కరుణించు తల్లి ఎపుడును
కరుణామయి ధరణి వలె యకారణముగన్
కరుణను తెలియము హీనత,
కరుణించు మము నెపుడును కారుణ్యానిధీ. 81.

కం. మనసు మనిషిని దెలుపు, నిల
మనిషి మరుగుగాగ మనసు మనిషిని గాంచున్
కనులేమి కనగలవు?తన
మనసు తెలుపు నిను గనుటకు మార్గము తల్లీ. 82.

కం. మనసున్న, మనిషి తెలియును
కనులకు కనిపింపనివియు, కమనీయముగా
కనవచ్చు నిను, శిలలక
ల్పనల, మనసు నిను మరిమరి పరికింపంగా. 83.

కం. మనసు నినుగనును- కనులున్
నిను విగ్రహమునఁదెలుపగ - నినుసేవింపన్
మననివ్వరు రాతి గొలుతు
రనుచును, రాయయిన నీకు రవ్వయె తల్లీ. 84.

కం. రాయిని పూజింప, గలుగు
నా యిల ముక్తి, యని మూల్గు - నా రాతి మనం
బే యిల గునియును - మనసే
రాయిని దేవునిగఁ జేయు, రాగము విడువన్. 85.

కం. మనమున నిను గాంచుటకై
తనవున మోహము విడిచి సతతముగ వగవన్
కనవచ్చు నీదు కరుణను
ఘన వాత్సల్యత నెపుడును కావగ తల్లీ. 86.

కం. పుట్టినపు డేడ్వగ కరుణ
బుట్టి కలత బోనడంచ, బుట్టదు నీపై
పుట్ట దగు నపేక్ష, యహమె
పుట్టి మము మురిపెము సేసి పుట్టిని ముంచెన్. 87.

కం. విజయము నొంద వలె ననగ
నిజమగు శతృవుం దెలిసియె నిజమార్గమునన్
ఋజువుగ పోరవలె నతిస
హజ పద్ధతి నిల నహమే శతృవని దెలియుచున్. 88.

కం. మనుజునకు నహంకారమె
కనుచాటగు శతృవు, పోరగ నచల చిత్తం
బును నీ పద స్మరణమున్
ధనువుం బాణములుగ వసుధను జయ మొసగున్. 89.

కం. భారము నీ కొసగక మరి
భారము మోయు మది, ఖరము భంగి ధరిత్రిన్
భారము నీదని తెలియక
భారమున నణగు నిల మది భావాతీతా. 90.

కం. మది నిను జేర్చుట నీ వెరు
గుదువు, మమతల బడదోయ గుణమగునె, మదీ
య దురితముల బాపి యెపుడు
మది నిను గను నటుల జేయుమమ్మ మరాళీ. 91.

కం. చిత్తము నీ యందు కలియ
నుత్తమమగు బుద్ధి గలుగు, నుర్వి నెవరికిన్
చిత్తము శుద్ధియగు, మనో
యత్తము నీ దగు, భువి దివి యగునో యమ్మా. 92.

కం. మాటల నాయువు పోవును
మాటయె ప్రాణము మనిషికి మది దలప వలెన్
మాట యొనగూర్చు ముదమును
మాట తరింపు నొనగూర్చు మహిలో తల్లీ. 93.

కం. గురువు లెటు వచ్చిరీ భువి
గురువగుటకు గురుతరమగు గుణముల తోడన్
నిరతము నీ మాయ నెఱిగి
పరమము దెలియుచు నిల దెలుప వలయునమ్మా. 94.

కం. గురువన - గురుతర బాధ్యత-
గురు భారము నీకొసగగ గురువవు నీవే
గురువులకు గురువగుదువట
గురు మూర్తి వయి మము గాచు గుణనిధి వమ్మా. 95.

కం. శాంతము వెదకిన దొఱకదు
శాంతమె మనసుకు పునాది, శాంతి నొదలగన్
శాంతమునకె పరుగు లిడుచు
శాంతము నొందు మది యిదియె సహజము మదికిన్. 96.

కం. శైశవమగు శవముం జొని
యాశల బందీ యగుచును అడియాసల పెం
పౌ శర బాధల కోర్వక
నీ శరణు కొఱకిల నేడ్తు నిరతము తల్లీ. 97.

కం. పంకిలముఁ గడుగ పని గొని
వంకిల జలమున దనుపగ పరిశుద్ధతకునై
పంకిలము తొలగు, పాపపు
పంకిల మంటక మము నిల పాలింప దగున్. 98.

కం. జీవి దగిలి యున్న శివమగు
జీవి వదలనది శవమగు, జీవికి యిరవై
జీవిని బందీ జేయుచు
జీవిని మమతల బొరల్చి జేజే లరచున్. 99.

కం. పొరబడి, యాశల తొందర
జొరబడి, వాసనల దగిలి చురకల దినుచున్
మరలగ జాలక నిరికితి,
కరుణను నను గని, విముక్తి కావింప దగున్. 100.

కం. నిండెను నూరేండ్లును, యే
నిండుగ తెలియకయె నీదు నిజ రూపమునున్;
మెండుగ దెలుపుము - మాయలో
నుండక నినుతెలియ -నే నిను మది దలంతున్. 101.

కం. త్రిగుణములకు కట్టుబడుచు
ను గుణముల గెలువగ నే నిను ప్రార్థింపన్
సగుణోపాసన చేయగ
దగ నిర్గుణమున మది నిరతము నినుఁ జూచెన్. 102.

కం. బొమ్మలకు లాల పోయుచు
అమ్మల పాత్ర వహియించు అర్భకు వోలెన్
బొమ్మల రూపున నినుగన
అమ్మవు మము కరుణఁ గాతు వానందముగన్. 103.

కం. నవచక్రాధీశ్వరివై
నవనాడుల నటనమాడు నను గావగ నీ
నవదుర్గలు నా దుర్గమ
యవరోధము బాపిరి యనయము నిను గాంచన్. 104.

కం. ఇచ్చున దెవ్వరు, మరియిల
పుచ్చుకొను నెవరు? తలపగ, పురుషార్థముకై
ఇచ్చునది నీవు, మరి యదె
పుచ్చు కొనుదు వనుచుఁ దెలియు పుణ్యాత్ములకున్. 105.

కం. బురదను తామర బుట్టును,
బురదలొ నుండియు, పెరుగుచు, బురదను విడుచున్
సరసముముగ గాంచ కిటుకిదె
నరజన్మ-బురదను పెరుగు నాత్మ నిను గనన్. 106.

కం. ఆత్మ వెడలె నమ్మ నొదలుచు
ఆత్మ తహతహల నిరతము అమ్మను వెదకున్
ఆత్మ గుణమిదియె నరులకు,
ఆత్మకు నందఱు నొకటియె - అమ్మయె యగుటన్. 107.

కం. శుద్ధమగు వాన నీర
శుద్ధమగు భువిని దనుపగ శుభ్రము నొదలున్
శుద్ధమగు నాత్మ తొలుత న
శుద్ధత నొందెను, నిను గని శుద్ధత నొందున్. 108.

## అర్పణ

కం. నీవిచ్చిన మాటలివిగొ
నీవి యనఁగ నీ కొసఁగెద, నేనిల, తల్లీ
నావి యనుచు నొసగంగా
నా వాసనలు దగ నీకు నర్పణ సేతున్.

కం.	ననుగన సంతస మందుచు
తను వొసగిన అమ్మ,నాన్న, తరియింపంగా
యన, నీ సాధన కవనము
ను నా కొసగితివి నయముగను, నిను నుతింతున్.

## నమములు

కం.	అమ్మకు నాన్నకు నమములు
అమ్మా యన కరుణ జూపె నా దేవతయున్
కమ్మని మాటల భక్తిని
ఇమ్ముగ మాకిడె వెలుగును ఇల బ్రతుకుటకున్.

శ్రీ శ్రీ శ్రీ